Literacy for a Billion

Movie: Rayudu
Year: 1998

Song: Yela Yela Cheli Yela
Lyricist: Sirivennela Sitarama Sastry

నిసనిరి నిసపని నిసరిరిసా
నిసనిరి నిసపని నిసరిరిసా

ససనిసరీ సానిప
ససనిసరీస

ససనిసరీ సానిప
ససనిసరీస

ఎలా ఎలా చెలీ ఎలా
చలి తీరేది ఎలా

ఇలా ఇలా మరీ ఇలా
నులివెచ్చని పెదవా

తెగించి అల్లుకో ఇలా

బిగింపు జంట సంకెళా

నివురు వదిలిన నిట్టూర్పులా

ససనిసరీ సానిప
ససనిసరీస

ససనిసరీ సానిప
ససనిసరీస

ఎలా ఎలా చెలీ ఎలా
చలి తీరేది ఎలా

ఒంటరీడులో అజ్ఞానం

చూసి నవ్వదా శృంగారం
కౌగిలింతలో కోడె యీడుకి
కొత్త  ద్యలే నేర్పిద్దాం

కొంటె కాంక్షల జతబంధం
బాలశిక్షగా భా ద్దాం
రాలి పడిన ఈ మల్లెపూలనే
అక్షరాలుగా చదివేద్దాం

బళ్ళోకి పోనంటున్న చిన్నారిలా
ఒళ్ళోకి రానంటోందే బిడియం ఎలా

పిడికిల్ని గిచ్చి గిచ్చి
శిక్షించుకో
బుగ్గల్ని ముద్దులిచ్చి
లాలించుకో

కలవరింతలు వల్లించుకో

ససనిసరీ సానిప
ససనిసరీస

ససనిసరీ సానిప
ససనిసరీస

ఎలా ఎలా చెలి ఎలా

నులి వెచ్చని సెగలా
పద ని నీ నీ నీ

నిగపమ గ  గ గ

పద నీ నీ నిరిని

నిగపమ గ గ గా

మోయలేనయ్యో సింగారం
సాయం ఎయు నీ జాగారం
హాయి భారమే రాయబారమై
రేయి బేరమే సాగిద్దాం

తియ్య తియ్యగా ఆ నేరం
చేయమన్నది ఈ దూరం
చిలిపి కయ్యమే తప్పదన్నది
తలుపు లేసిన ఆచారం

అల్లాడే ఆరటాలే చల్లారగా
కల్లేసి పోరాటాలే సాగాలికా

తెల్లారే దాక పేచి కావాలిగా
పొద్దున్నే రాజీకి రావాలిగా

వలపు అలసట గెలుపే కదా

ససనిసరీ సానిప
ససనిసరీస

ససనిసరీ సానిప
ససనిసరీస

ఎలా ఎలా చెలీ ఎలా
చలి తీరేది ఎలా

ఇలా ఇలా మరీ ఇలా
నులివెచ్చని పెదవా
తెగించి అల్లుకో ఇలా
బిగింపు జంట సంకెళా

నివురు వదిలిన నిట్టూర్పులా

ససనిసరీ సానిప
ససనిసరీస

ససనిసరీ సానిప
ససనిసరీస

*Disclaimer: PlanetRead does not own these lyrics and is not using them for any commercial purpose. For over 20 years, PlanetRead has been subtitling Bollywood songs for mass literacy. These lyrics are being offered as part of PlanetRead's literacy development initiative.*

*PlanetRead is a tax-exempt, not-for-profit: 501(c) (3) in the United States and 80(G) in India.*